

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసింది టీడీపీనే. కులాలు, మతాలు నాకు ముఖ్యం కాదు. కులాలు కాదు.. తెలుగుజాతినే నేను చూస్తా. అమరావతిని సీఎం జగన్‌రెడ్డి నాశనం చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చారు. కోర్టులు చివాట్లు పెడుతున్నా జగన్‌రెడ్డి తీరు మారడం లేదు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఒక్కతాటిపైకి వచ్చి జగన్ రెడ్డిని సాగనంపాలి. - నారా చంద్రబాబునాయుడు

## లోకేష్‌కు అభినందనలు, పవన్‌కు కృతజ్ఞతలు: చంద్రబాబు

- టీడీపీ-జనసేన పొత్తుపై ప్రజల్లో పూర్తి విశ్వాసం
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నవశకం సభతో స్పష్టమైంది

2

## నేను కులం, మతం చూడను..

# తెలుగుజాతి అభివృద్ధినే చూస్తా: చంద్రబాబు




- పేదరికం లేని సమాజం కోసమే నేను పనిచేస్తా
- అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసింది టీడీపీనే
- రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనం, మూడు రాజధానులంటూ విధ్వంసం
- రాష్ట్రానికి మంచి జరగాలని చర్చిల్లో ప్రార్థనలు చేయాలి
- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
- కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత

2



### ముఖ్యమంత్రిగా ఏం సాధించారని

## పుట్టినరోజు వేడుకలు

- అచ్చెన్నాయుడు

బర్త్ డే కోసం రూ.100కోట్ల ఖర్చు జగన్‌రెడ్డి రాచరిక పోకడలకు నిదర్శనమని ఆగ్రహం



అమరావతి: ముఖ్యమంత్రిగా చివరి పుట్టిన రోజు జరుపుకుంటున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యంగ్యం ప్రదర్శించారు. బర్త్ డే పేరుతో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాకు ప్రకటనల రూపంలో రూ.100 కోట్ల ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేయడం జగన్‌రెడ్డి పెత్తందారీ పోకడలను తెలియజేస్తోందని విమర్శించారు.

- మిగతా 2లో..

### రైతు ఆత్మహత్యలు కావు..

## జగన్ సర్కార్ హత్యలే: లోకేష్

- పంట నష్టపోయి, ప్రభుత్వం ఆదుకోక దుగ్గిరాలలో మరో రైతు కిశోర్ బాబు ఆత్మహత్య
- పది రోజుల క్రితం బలవన్మరణానికి పాల్పడిన రైతు తుల్లిమిల్లి బసవయ్య
- రాష్ట్రంలో అన్నదాతల దారుణ పరిస్థితులపై యువనేత ఆందోళన
- రైతులు ధైర్యంగా ఉండాలి, 3 నెలల్లో వచ్చే ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా

2



### సీఎం హోదాలో

## ఇదే మీకు చివరి బర్త్‌డే

జగన్‌కు అయ్యన్నపాత్రుడి శుభాకాంక్షలు



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు వ్యంగ్యపూరితంగా శుభాకాంక్షలు తెలిపారు. మీకు ఆయురారోగ్యాలు కలగాలి.. అయితే సీఎం హోదాలో మీకు ఇదే చివరి బర్త్ డే అవుతుంది.. ఎందుకంటే మీరు మూడు నాలుగు నెలల్లో మాజీ సీఎం అవ్వబోతున్నారని ఎక్స్‌లో అయ్యన్న పేర్కొన్నారు. ఈ విషయం మీకూ పూర్తిగా అర్థం అయినట్లు ఉంది.

- మిగతా 2లో..

### నవశకం సభ గ్రాండ్ సక్సెస్‌తో

## వైసీపీ గుండెల్లో రైళ్లు: వర్ల



- యువగళం ముగింపు సభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు
- వైసీపీ భేల్ ఖతం, దుకాణ్ బంద్ అన్న లోకేష్ మాటలు అక్షర సత్యం

5

### జగన్ పాలనలో

## విద్యా వ్యవస్థ సర్వనాశనం: మాల్యాద్రి

- విద్యావ్యవస్థను నిజంగా ఉద్ధరిస్తే మా ప్రశ్నలకు జగన్, సాక్షి మీడియా సమాధానం చెప్పాలి
- విద్యారంగం అథమస్థాయికి పడిపోవడానికి కారణం జగన్‌రెడ్డి అవినీతే : జవహర్



6

### ఏపీలో ఈసీ ఆదేశాలు

## అమలుకావడం లేదు

అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యల్లేవు: లోక్‌సభలో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్

7

కేంద్రం నిధులిచ్చినా... రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు: కేశినేని నాని

# నేను కులం, మతం చూడను..
# తెలుగుజాతి అభివృద్ధినే చూస్తా: చంద్రబాబు




అమరావతి: మానవ ప్రయత్నానికి దేవుని అశీస్సులు ఉన్నప్పుడే సంకల్పం నెరవేరుతుందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో పేదరికం లేని సమాజం చూడాల నేది తన ఆకాంక్ష అని. దాని కోసమే తాను పనిచేస్తానన్నారు. నేను ఎప్పుడూ కులం, మతం అనేది చూడలేదు.. తెలుగు జాతి అభివృద్ధి కోసమే కృషి చేశానన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాల యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు, పార్టీ సీనియర్ నేతలు, పార్టీ క్రిస్టియన్ విభాగం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు పవిత్రమైన మేరీమాత దేవాలయానికి వెళ్లడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సమస్త మానవాళి రక్షణ కోసం దేవుడు ఏసు మానవ రూపంలో వచ్చారు. ప్రభుత్వం తరుపున సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో నేను సీఎంగా ఉన్న సమయంలో మొదలు పెట్టాను. నేను ఈ రోజు మేరీమాత దేవాలయంలో బైబిల్ చదివాను. ఏ వ్యాఖ్య చూసినా సమాజ హితం కోసమే బోధనలు ఉన్నాయి. శత్రువును కూడా ప్రేమించాలి అని బైబిల్ చెపుతోంది. కానీ మిత్రుడిని కూడా శత్రువుగా చూసే పరిస్థితి నేడు ఉంది. క్రిస్టియానిటీ అంటేనే సేవ. స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు పెట్టి క్రిస్టియన్ మిషనరీలు సేవ చేస్తున్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ లో అన్న ఎన్టీఆర్ చదువుకున్నారు. ప్రభుత్వాలు చేయలేని పనులు ఎయిడెడ్ సంస్థలు చేశాయి. ఎయిడెడ్ సంస్థలకు గత ప్రభుత్వాలు గ్రాంట్ ఇచ్చి ప్రోత్సహిం చాయి. కానీ నేడు ఆ ఆస్తులు కొట్టేసే ప్రయత్నం జరుగుతోంది. ఏడు లక్షల కోట్ల ఎయిడెడ్ ఆస్తుల కోసం కొట్టేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఇది తప్పు అని చెపితే వారిపై కేసులు పెడుతున్నారు. గుంటూరు నగరం అనగానే శంకర్ విలాస్ హోటల్ గుర్తు వస్తుంది. రంగనాయకమ్మ అనే ఆమె ఆ హోటల్ పెట్టింది. విశాఖలో జరిగిన ఎల్జి పాలిమర్స్ ప్రమాదంపై ఆమె చిన్న పోస్టు ఫార్వర్డ్ చేసింది. తన అభిప్రాయం చెప్పినందుకు వృద్ధురాలు అయిన ఆమెపై కేసు పెట్టారు. ఆమెను బెదిరించారు. అనేక తప్పుడు కేసులు పెట్టి హోటల్ మూయించారు. దీంతో ఆమె వేరే బిజినెస్ మొదలు పెడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. దీంతో ఆమె ఇక్కడ బతకలేం అని హైదరాబాద్ వెళ్లిపోయింది. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు బాధ కలుగుతుంది. ప్రజలంతా వీటి గురించి ఆలోచించాలి. సెమీ క్రిస్మస్ లాంటి కార్యక్రమం చేసుకోవడమే కాదు...ఇలాంటి అంశాల గురించి మనం మాట్లాడాలి, ఖండించాలని చంద్రబాబు అన్నారు.

### వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయి

పార్టీలు దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయం మీద దాడి చేశారు. దీనిపై కేసు పెడితే పోలీసులు కనీసం స్పందించలేదు. రాష్ట్రంలో గంజాయి విపరీతంగా ఉంది అని ప్రశ్నించినందుకు వచ్చి టీడీపీ పార్టీ ఆఫీస్ పై దాడి చేశారు. రాజకీయ పార్టీలపైనే ఇలాంటి దాడులు చేస్తే...ప్రజా సమస్యలపై ఎవరు మాట్లాడుతారు. రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ భ్రష్టు పట్టాయి. రోడ్లు ఎలా ఉన్నాయో మనం చూస్తూనే ఉన్నాం. సమాజ హితం కోసం పనిచేయమని ఏసుప్రభువు కూడా చెప్పారు. ఎన్నికలకు ఇంకా 100 రోజులు మాత్రమే ఉంది. ప్రజలు అంతా ఆలోచించాలి. మనం గళం ఎత్తకపోతే శంకర్ విలాస్ రంగనాయకమ్మ లా అయిపోతాం. రంగానాయకమ్మ అని పేరు ఉన్నందుకు ఆమె పేరు లో కూడా కులం చూశారు. హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేస్తే... ఒక్క కులమే అభివృద్ధి చెందిందా? నేను ఒక్క కులం కోసం అభివృద్ధి చేశానా? హైదరాబాద్‌లో నేను మొదలు పెట్టిన అభివృద్ధిని నాటి వైఎస్ఆర్ నుంచి నేటి రేవంత్ వరకు కొనసాగిస్తున్నారు. కానీ మన ఏపీలో మాత్రం అమరావతిని నాశనం చేశారు. రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చారు. మూడు రాజధానులు అంటూ విధ్వంసం చేశారని చంద్రబాబు విమర్శించారు.

### సమాజం కోసం పనిచేయాలి

గుంటూరు చర్చికి నేను పది కోట్లు ఇస్తే దాన్ని పూర్తి చెయ్యలేదు. కానీ విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టి నేను పేదల బిడ్డను అంటున్నాడు. అన్నీ చేసి పైన దేవుడు ఉన్నాడు...కింద నేను ఉన్నాను.... మీ బిడ్డను అంటున్నాడు. లోకంలో ఎవరూ శాశ్వతంగా ఉండరు. కానీ సమాజం శాశ్వతం. సమాజం కోసం పనిచేయాలి. క్రైస్తవులు జెరూసలేంకు వెళ్లేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం రూ. 50 వేల ఆర్థిక సాయం చేసింది. గుంటూరులో రెండు ఎకరాల్లో క్రిస్టియన్ భవనం నిర్మాణానికి రూ. 10 కోట్లు ఇచ్చాం. మరో 6 కోట్లు కూడా కేటాయించాం. విజయవాడ చర్చికి 1.5 కోట్లు ఇచ్చాం. శ్మశాన వాటికలకు భూమి కావాలి అంటే... ప్రత్యేక భూసేకరణ కార్యక్రమం చేపట్టాం. క్రిస్మస్ రోజు పేదలు కూడా పండుగ చేసుకోవాలి అని క్రిస్మస్ కానుకలు ఇచ్చాం. చర్చ్ ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం చేశాం. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాము. గతంలో టీడీపీ హయాంలో తీసుకువచ్చిన ఈ విధానాన్ని కొనసాగించాలి. జెరూసలేం వెళ్లే వారికి 50 శాతం ఖర్చు ప్రభుత్వాలు భరించాలి అని కోరుతున్నారు. దీన్ని అధికారంలోకి వచ్చాక పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకుంటూ చర్చిల్లో ప్రార్థనలు చేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## లోకేష్‌కు అభినందనలు, పవన్‌కు కృతజ్ఞతలు: చంద్రబాబు

అమరావతి: యువగళం పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఎక్స్ వేదికగా అభినందించారు. విజయనగరం జిల్లా పోలిపల్లి సమీపంలో లక్షలాదిమంది ప్రజలు హాజరైన యువగళం-నవశకం సభను పరిశీలిస్తే ఏపీ ప్రజలు మార్పు కోరు కుంటున్నారనే విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. రాష్ట్ర పునర్‌వైభవాన్ని, పునర్నిర్మాణాన్ని ప్రజలు కోరుకుం టున్నారని తెలిసిపోతోందన్నారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ, జనసేన పొత్తుపై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని తేలిపోయిందన్నారు. ప్రజల అకాంక్షలు మేరకు రాష్ట్ర పునర్నిర్మాణానికి రెండు పక్షాలూ కట్టుబడి ఉంటాయని చంద్రబాబు తెలిపారు. యువగళం-నవశకం బహిరంగ సభలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రిగా ఏం సాధించారని పుట్టినరోజు వేడుకలు: అచ్చెన్నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

నెలకు ఒక్క రూపాయే గౌరవ వేతనం తీసుకుంటానని గొప్పలు చెప్పిన జగన్ రెడ్డి.. పుట్టినరోజు పేరుతో కోట్లు ఖర్చు చేయడం ఆయన రాచరిక పోకడలకు అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు వేయడం, సొంత పత్రిక సాక్షికి ప్రకటనలు ఇవ్వడం, కొంతమంది కాంట్రాక్టర్లకు దోచిపెట్టడంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేయడంపై ముఖ్యమంత్రికి లేకపోవడం బాధాకరం. జీతాలు పెంచమని అంగన్వాడీలు ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తుంటే కనీసం స్పందించని ముఖ్యమంత్రి తన పుట్టినరోజు కోసం కోట్ల రూపాయిలు వృథా చేయడం దేనికి సంకేతం? పైగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి ఫ్లెక్సీలను విద్యార్థులే స్వయంగా తయారుచేసి ప్రదర్శించాలని ఆదేశాలివ్వడం సిగ్గుచేటు కాదా? నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. పన్నుల బాదుడు, చార్జీల మోత, నిత్యావసరాల పెంపుతో పేద, మధ్యతరగతి నడ్డి విరిచారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. ఇన్ని వైఫల్యాలు కళ్ల ముందు కనిపిస్తుంటే ఘనంగా బర్త్ డే ఎలా చేసుకోవాలనిపించిందో జగన్ రెడ్డికే తెలియాలని గురువారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

### నభూతో నభవిష్యత్ అన్న రీతిలో యువగళం ముగింపు సభ

విశాఖపట్నం: యువగళం ముగింపు సభ విఫలం అవ్వాలని కంకణం కట్టుకున్న వైసీపీ ప్రభుత్వం అడుగడుగునాఅడ్డంకులు సృష్టించిందని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల్లో తిరుగుబాటు వస్తే జగన్ అడ్డుకోలేడని నవశకం సభ నిరూ పించిందన్నారు. ఉత్తరాంధ్రచరిత్రలోనే అతి పెద్ద సభ యువగళం ముగింపు సభ అని అన్నారు. సభసక్సెస్ చేసిన టీడీపీ-జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు వచ్చినట్లుగా నవశకం సభకు ప్రజలు తరలి వచ్చారన్నారు. రేపు జరిగే ఎన్నికలు జగన్‌కు టీడీపీకి మధ్య కాదని.. జగన్‌కు జనసేన మధ్య కాదని.. జగన్‌కు ప్రజలకు మధ్య పోటీ అని అన్నా రు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారన్నారు. నభూతో నభవిష్యత్ అన్న రీతిలో సభ జరిగిందని తెలిపారు. రాష్ట్రం లో త్వరలో మూడు చోట్ల ఇదే తరహాలో సభలు నిర్వహిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

## రైతు ఆత్మహత్యలు కావు.. జగన్ సర్కార్ హత్యలే: లోకేష్

అమరావతి: రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహ్యలన్నీ జగన్ సర్కార్ చేస్తున్న హత్యలేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండి పడ్డారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం వీర్ల పాలెంలో కిశోర్‌బాబు అనే రైతు ఆత్మ హత్యకి పాల్పడటం రాష్ట్రంలో రైతన్నల దుస్థితికి అద్దం పడుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తుఫాన్ వల్ల ఐదెకరాల మినుము పంట నష్టపోయి, చేసిన అప్పులు తీర్చే మార్గంలేక కిశోర్ బాబు బలవన్మరణానికి పాల్పడిన సంఘ టనతో తీవ్రవిషాదంలో మునిగిపోయా నని లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పదిరోజుల క్రితం దుగ్గిరాలకి చెందిన రైతు తుల్లి మిల్లి బసవ పున్నయ్య ఆత్మహత్య తనని తీవ్రంగా కలిచివేసిందన్నారు. కరువుతో కొంత, తుఫాన్‌తో పూర్తిగా నష్టపోయి నా, జగన్ సర్కారు ఆదుకోకపోవడం వల్లే అన్నదాతల ఆత్మహత్యలు జరుగు తున్నాయన్నారు. ఇవి జగన్ సర్కారు చేసిన హత్యలేనని లోకేష్ ఆరోపించారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం రెండో స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం వైకాపా ప్రభుత్వం రైతన్నల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిదర్శన మన్నారు.

రైతులెవరూ అధైర్యపడి ఆత్మహత్య లు చేసుకోవద్దని, మూడునెలల్లో ప్రజా ప్రభుత్వం వచ్చి ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకి పాల్పడిన తుల్లిమిల్లి బసవపున్నయ్య కుటుంబానికి టీడీపీ సాయం చేసిందని, కిశోర్ బాబు కుటుంబానికీ అండగా ఉంటామని పేర్కొన్నారు.

## సీఎం హోదాలో ఇదే మీకు చివరి బర్త్‌డే

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఒక్కరోజులో మీ పుట్టిన రోజు ప్రకటనల పేరుతో సొంత పత్రిక కోసం రూ.100 కోట్లు కొల్లగొట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ శాఖల నుంచి కోట్లు కుమ్మరించి శు భాకాంక్షలకు ప్రకటనలా? ప్రైవేటు సంస్థలను బెదిరించి మరీ యాడ్స్ పేరుతో వసూలు చేస్తారా? పుట్టిన రోజు నాడూ అబద్ధాలు చెప్పడమే మీ నైజమా అని అయ్యన్న విమర్శలు గుప్పించారు.

అందుకే నువ్వు 420 సీఎం

అందుకే నిన్ను 420 సీఎం అంటాను. గూగుల్‌ని అడిగినా నువ్వు 420 సీఎం అని చెబుతుంది. నేను వాస్తవమే చెపుతున్నా, కావాలంటే చెక్ చేసుకోండి. తుఫాన్‌తో నష్టపోయిన బాధితులను ఆదుకోవడం కూడా రాదు. అప్పుచేసి ఆదుకుంటానని ఎవరైనా చెపుతారా? గిరిజనులకు ఏం పొడిచావని చింతపల్లికి వెళ్ళావ్? ఏజెన్సీ లో మంజూరు చేసిన హైడ్రో ప్రాజెక్టుని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నీ సొంత మనిషికి ఈ ప్రాజెక్టు ఇచ్చావ్. దీనివల్ల 40 గిరిజన గ్రామాలు మునిగిపోతాయ్. 53 వేల ఎకరాలకు సాగు నీరు అందదు. నిన్ను గెలిపించిన గిరిజనులకు నువ్వు ఇచ్చే గిఫ్ట్ ఇదా? నువ్వు చింతపల్లిలో కేక్ కట్ చేసే ముందు సమాధానం చెప్పాలి. పర్యాటక శాఖా మంత్రి హోదాలో గిరిజనులతో డాన్స్ చేసిన రోజా కూడా దీని కోసం నోరు విప్పలేదే? పుట్టినరోజు సందర్భంగా జగన్ కు బుద్ధి ఇవ్వాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానని అయ్యన్న అన్నారు.





## మేరీమాత సన్నిధిలో..

# చంద్రబాబు దంపతుల ప్రత్యేక ప్రార్థనలు





### ప్రార్థనల్లో పాల్గొన్న పలువురు టీడీపీ నేతలు

విజయవాడ: విజయవాడ నగరం గుణదలలో ఉన్న మేరీమాతను టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి గురువారం దర్శించుకున్నారు. అనంతరం అక్కడ జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. చంద్రబాబు దంపతులతో పాటు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రులు దేవినేని ఉమా, జవహర్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ నాయకుడు నాగుల్ మీరా, తదితరులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు విశాఖ నుంచి గన్నవరం విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి మేరీమాత చర్చికి వెళ్లారు.













చైతన్యరథం

# టీడీపీ జాతీయ కార్యాలయంలో కన్నుల పండువలా సెమీ క్రిస్మస్ వేడుకలు

## పెద్ద ఎత్తున పాల్గొన్న పాస్టర్లు, క్రైస్తవులు




అమరావతి, చైతన్యరథం: మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పెద్దఎత్తున పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొనగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, వర్ల రామయ్య, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంఛార్జ్ రామాంజినేయులు తదితరులు ఈవేడకుల్లో పాల్గొన్నారు. ముందుగా ఫాస్టర్లు ప్రార్థన చేసి చంద్రబాబు మళ్లీ సిఎం కావాలని, రాష్ట్రానికి మంచి రోజులు రావాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అనంతరం వేడకల్లో పాల్గొన్న నేతలు తమ సందేశాలు ఇచ్చారు.

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ!




సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సంఘ కాపర్లు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. దేవాతిదేవుడైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం కలిగిస్తోంది. అధికారంలో ఉన్నప్పు డు ఇవే వేడుకల్ని తెలుగుదేశం పార్టీ అంగరంగ వైభవంగా జరిపింది. అధికారంలోకి వచ్చాక జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడూ ప్రభుత్వం తరుపున సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించలేదు. ఎన్నికలు సమీపిస్తున్నాయని మొన్ననే మొక్కు బడిగా నిర్వహించాడు. బైబిల్‌ను, ఏసుప్రభువుని రాజకీయాలకు వాడు కున్నది జగన్మోహన్‌రెడ్డి ఒక్కడే. బైబిల్ ఇచ్చి తల్లిని, చెల్లిని రోడ్లపైకి పంపి, వారితో ఉపన్యాసాలు ఇప్పించి క్రైస్తవుల్ని మోసగించాడు. జగన్‌రెడ్డేమో స్వరూపానంద సరస్వతిస్వామి వద్దకు వెళ్లి ఆశీర్వాదం పొంది, గంగా నదిలో మునిగి జంధ్యం వేసుకున్నాడు.ఎవరైనా సరే వారికి నచ్చిన మతాన్ని అనుసరించవచ్చు. కానీ రాజకీయాల కోసం తల్లిని, చెల్లిని అడ్డం పెట్టుకొని తాను క్రైస్తవుడని నమ్మించిన జగన్, ఇంకోరకమైన వేషం వేసి క్రైస్తవ సమాజాన్ని వంచించాడు. అవసరం తీరడంతో ఇప్పుడు తల్లిని, చెల్లిని తన వద్ద లేకుండా చేశాడు.. మరలా ఎన్నికలు వచ్చే సరికి ఎవర్ని, ఏ నటుల్ని రంగంలోకి దించుతాడో తెలియదు. కులాలు, మతాల మధ్య చిచ్చురేపడ మే జగన్‌రెడ్డి నైజం. ఏసుక్రీస్తు తన శిష్యులకు సందేశమిస్తూ మాట్లాడిన దృశ్యాలకు సంబంధించిన చిత్రాల్లో తన బొమ్మలు వేసి, తానే ఏసుక్రీస్తు అన్నట్టు భారీ హోర్డింగులు, బ్యానర్లు విజయవాడ సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పాటు చేయించాడు. జగన్‌రెడ్డి తాను ఏసుప్రభువుతో పోల్చు కోవడం చూస్తుంటే నిజంగా సిగ్గేస్తోంది. ఇలా మాట్లాడ టం సరైంది కాదు కానీ.. ఈ ముఖ్యమంత్రి చేసేవి చూశాక మాట్లాడక తప్పడం లేదు.

చంద్రబాబునాయుడిని అన్యాయంగా జైలుకు పంపినప్పుడు అన్నికులాలు, మతాలు స్పందించాయి. గుంటూరులో క్రైస్తవ సోదరులు.. పాస్టర్లు ధర్నాలు చేశారు. ప్రతిఒక్కరూ ఈ ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని గుర్తించాలి. ఈ ప్రభుత్వంలో క్రైస్తవులకు ఎలాంటి ప్రయోజనాలు లేవు. చంద్రబాబునాయుడి ప్రభుత్వంలో ఎస్సీల తో పాటు, దళిత క్రైస్తవులు అందరికీ అన్నిరకాల పథకాలు అందించాం. జగన్‌ను నమ్మి క్రైస్తవులు అన్ని రకాలుగా మోసపోయారు.క్రైస్తవ సమాజాన్ని మార్చే సంఘ కాపర్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు రాష్ట్రానికి భవిష్యత్ కావాలని తెలుసుకోండి. విశ్వాసులుగా మీ ప్రార్థనల్లో చంద్రబాబునాయుడి గెలుపుకోసం ప్రార్థించండి." అని ఆనంద్ బాబు కోరారు.

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ...!




"ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు ఆరాధించే ప్రభు వైన ఏసు క్రీస్తు గొప్పతనం అందరికీ తెలిసిందే. చంద్రబాబునాయుడిని 2 దశాబ్దాలుగా చాలా దగ్గరిగా చూస్తున్నా. ఆయన అనునిత్యం రాష్ట్ర సంక్షేమం.. ప్రజల గురించి తప్ప మరో విధంగా ఆలోచించరు. అలాంటి వ్యక్తిని తప్పుడు కేసులు పెట్టి చెరసాలపాలు చేశారు. 52రోజులు చంద్రబాబునాయుడిని జైల్లో ఉంచడం ద్వారా జగన్మోహన్‌రెడ్డి అతని పతనానికి అతనే నాంది పలికాడు. చంద్రబాబుకి క్రైస్తవత్వం అంటే చాలా అభిమానం, ఆయన స్వతహాగానే శాంతమూర్తి. శాంతిని ప్రోత్సహించి,మంచిని పెంపొందించే క్రైస్తవ మతమంటే అమితంగా అభి మానిస్తారు. తాను జైల్లో ఉన్నప్పుడు కూడా ఎక్కడా అరాచకం, దౌర్జన్యం చేయవద్దని ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రైస్తవులకు ఎంత మేలు చేశారో మీకు తెలుసు. మనబిడ్డలు ఎంతోమంది విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారంటే దానికి కారణం చంద్రబాబే. పైకి చాలా గంభీరంగా కనిపించే చంద్రబాబు వేరు.. ప్రజలకోసం స్పందించే హృదయమున్న చంద్రబాబు వేరు. మన దళిత బిడ్డ రైలుప్రమాదంలో రెండుకాళ్లు కోల్పోతే ఆ బిడ్డకు కృత్రిమ కాళ్లు అందించి, రూ.11లక్షలు అందించిన మానవతావాది చంద్రబాబు. క్రైస్తవ ఆస్తులు దురాక్రమణకు లోనుకాకుండా కాపాడిన వ్యక్తి, క్రైస్తవుల శ్మశానాలకు ప్రహరీలు నిర్మించి కాపాడారు. క్రైస్తవ ఆడబిడ్డలకు పెళ్లికానుక సాయంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందించారు.

అందరి సంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని కోరుకునే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి. అన్ని మతాలు, కులాలను సమదృష్టితో చూసే వ్యక్తి ముఖ్యమంత్రి కావాలి. మనకు మేనమామ అంటున్న ఈవ్యక్తి వాస్తవంగా కంస మేనమామ. 187మంది దళితుల్నిపొట్టనపెట్టుకున్న ఈ వ్యక్తి మనకు మేనమామ ఎలా అవుతాడు? ప్రపంచ మేథావి డాక్టర్ అంబేద్కర్ పేరిట చంద్రబాబు తీసుకొచ్చిన విదేశీవిద్య పథకానికి ఈ పెద్దమనిషి తనపేరు పెట్టుకొని నాలుగున్నరేళ్లలో కేవలం ముగ్గురిని మాత్రమే విద్యాభ్యాసం కోసం విదేశాలకు పంపాడు.

క్రైస్తవ లోకం..దళితలోకం అందరూ ఆలోచించాలి. మనందరి సంక్షేమం కోరే చంద్రబాబునాయుడికి మద్దతు ఇద్దాం. రాష్ట్రంలోని ఒకకోటి దళితులు చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేస్తే మనందరం గుండెలపై చెయ్యేసుకొని ప్రశాంతంగా నిద్రపోవచ్చు.రాష్ట్రం అన్నిరకాలుగా అభివృద్ధిచెంది,మన బిడ్డలకు మంచి భవిష్యత్ లభిస్తుందని నమ్మండి."అని రామయ్య హితవు పలికారు.

### మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ...!

డిసెంబర్ నెల మొదలైనప్పటి నుంచీ ప్రతి క్రైస్తవ కుటుంబం వెలుగు చూపడానికి ప్రతీకగా తమ ఇంటి ఎదుట నక్షత్రాన్ని పెట్టుకుంటుంది. క్రైస్తవుల జీవితాల్లో నిజమైన వెలుగులు రావాలంటే అది చంద్రబాబునాయుడి పాలనతోనే సాధ్యం. "తనను తాను తగ్గించుకొనువారు హెచ్చింపబడుదురు" అన్న విధంగా అధికారం అనేది చంద్రబాబునాయుడు చూడంది కాదు. ఆయన నిస్వార్థంగా ప్రజల్ని పరిపాలించారు. కుటుంబాన్ని కూడా కాదని ప్రజల భవిష్యత్ కోసం కష్టపడ్డారు. అలాంటి వ్యక్తిని అన్యాయంగా.. కుట్రతో జైల్లో పెట్టారు. ఆసందర్భంలో ఏడవని మహిళ లేదు... రోదించని గుండె లేదు. 52 రోజులు ప్రజలు ఎంతగానో కుమిలిపోయారు. 'నిజం గెలవాలి' అని భువనమ్మ ప్రజలసాక్షిగా పోరాడారు. తాతలోని తెగింపు, నాన్నలోని నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న యువనేత నారా లోకేశ్ ఎంతో వేదనపడ్డారు. ఇవన్నీ ప్రతిఒక్కరూ గమనించాలి. ప్రజాసేవకోసం అంకితమైన చంద్రబాబు మనకోసం ఎంతో కష్టపడ్డారు. ఎన్నో అవమానాలు,బాధలుభరించారు అని తెలుసుకోండి. చంద్రబాబు దళితులకు, క్రైస్తవులకు ఎన్నో ఉపకారాలు చేశారు. ఆ ఉపకారాల్ని మనం ఎప్పటికీ మరువ కూడదు. దేవుని యొక్క ఆశీర్వాదాలు ఎవరిపై ఉంటాయో తెలుసుకోండి. మనం అందరం చంద్రన్నపై నమ్మిక ఉంచుదాం. ఆయనకు మద్దతుగా ముందుకు వెళదాం." అని పీతల సుజాత సందేశమిచ్చారు.



### మాజీ మంత్రి కే.ఎస్.జవహర్ మాట్లాడుతూ...!



"క్రైస్తవులమైన మనం తొందరగా మోసపోతామని గత ఎన్నికల్లో రుజువైంది.అజ్ఞా అతిక్రమమే మహాపాపమని బైబిల్ చెబుతోంది. జగన్మోహన్‌రెడ్డి తాను క్రైస్తవుడిని అంటూ బైబిల్‌లోని పదిఆజ్ఞల్ని ధిక్కరించాడు. పొరుగువానిపై అబద్ధపు సాక్ష్యంచెప్పవద్దని చెబుతుంటే, జగన్మోహన్‌రెడ్డి అబద్ధపుసాక్ష్యంతో చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపాడు. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించు అన్నవిధంగా మనందరం పొరుగువారిని ప్రేమించాలంటే తిరిగి చంద్రబాబుని అధికారంలోకి తీసుకురావాలి. మీ ఓటు ద్వారా ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలి." అని జవహర్ సూచించారు.

### రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మద్దిరాల మ్యాని మాట్లాడుతూ...!



చంద్రబాబునాయుడిని అన్యాయంగా, అక్రమంగా 52 రోజులు జైల్లో పెట్టినపుడు ఈప్రాంతంలోని అభిషిక్తులందరూ చలించిపోయారు. రాష్ట్రాన్ని బాగు చేయడం కోసం పాస్టర్లందరూ ముందుకు రావాలనికోరితే, వారంతా ప్లకార్డులతో రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. తరువాత వారంతా ప్రభుత్వ ఇబ్బందులు చవిచూశారు. ఏదిఏమైనా కూడా అందరికీ అండగా ఉండేది తెలుగుదేశంపార్టీ మాత్రమే. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పుడు క్రైస్తవ మనస్తత్వం కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాడని ఆనందించారు. కానీ కాలక్రమేణా ఆనందించినవారే ఎంతో బాధపడ్డారు... ఇప్పటికీ పడుతున్నారు. వాస్తవ పరిస్థితులు గుర్తించి క్రైస్తవ సమాజంపై అవగాహన కలిగిన నాయకుడు, క్రైస్తవులపై ప్రేమాభిమానాలు చూపే నాయకుడు, వారిపై అవగాహన కలిగిన నాయకుడికి అందరం అండగా ఉండాలని కోరుతున్నాను. అది మన బాధ్యత అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. క్రైస్తవుల బరియల్ గ్రౌండ్ సమస్యను గతంలో చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి 20ఎకరాలు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక కలెక్టర్ వెంటనే స్పందించి 17ఎకరాలు కేటాయించారు. 2018లో కార్పొరేషన్ అధికారులు ఆ స్థలాన్ని బాగు చేయించారు కూడా. అలానే క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి 2ఎకరాలు కేటాయించి, రూ.10కోట్లతో భవనం కూడా నిర్మించి ఇచ్చారు. 90 శాతం భవన నిర్మాణం పూర్తైంది. మరో రూ.6 కోట్లు ఇవ్వాలని నాడు సెమీ క్రిస్మస్ వేడుకల్లో మతపెద్దలు కోరితే, చంద్రబాబు వెంటనే వాటిని కూడా మంజూరు చేశారు.వైసీపీప్రభుత్వం రాగానే బరియల్‌గ్రౌండ్ స్థలంలో మైనింగ్‌చేసి, తాటిచెట్టులోతు తవ్వేసి మట్టిని అమ్ముకున్నారు. అలానే క్రిస్టియన్ భవన నిర్మాణాన్ని కూడా ఈ ప్రభుత్వం విస్మరించింది. క్రైస్తవులపై ఏమాత్రం విశ్వాసం లేని ప్రభుత్వం వైసీపీప్రభుత్వమే. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని అందరూ గ్రహించాలి. ఒక క్రైస్తవుడిగా అందరికీ చేతులెత్తి చెబుతున్నాను. క్రైస్తవమతంపై ప్రత్యేకశ్రద్ధ చూపిన ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడేనని గుర్తించండి. క్రైస్తవ సమాజం కోసం రూ.100కోట్లతో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసి,అనేక పథకాలు అందించిన మహనీయుడు చంద్రబాబు. అలాంటి నాయకుడికి మద్దతివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్క క్రైస్తవుడిపై ఉంది. చేసే ప్రతి ప్రార్థనలో చంద్రబాబునాయుడు మరలా అధికారంలోకి రావాలని ఆ ప్రభువుని వేడుకోవాలి."అని మ్యానీ సూచించారు.

- మిగతా వివరాలు 5వ పేజీలో





# జగన్ ఓటమిని ఖాయం చేసిన లోకేష్ యువగళం

**- పోటీకి అభ్యర్థులను వెతుక్కునే దుస్థితి వైసీపీది : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): [illegible]

## యువగళం - నవశకం విజయవంతం : సౌమ్య

- 5 లక్షల మందికి పైగా హాజరై గ్రాండ్ సక్సెస్
- జగన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో దారులు మూసుకుపోయాయి
- రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదు



నందిగామ (చైతన్యరథం) : [illegible]

## అంగన్వాడీల పోరాటానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మద్దతు



నెల్లూరు (చైతన్యరథం): [illegible]

## యువగళం ముగింపుసభ చారిత్రాత్మకం: కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): [illegible]

## నిరుద్యోగులను వంచించి జగన్... ప్రజాధనంతో జన్మదినోత్సవాలు జరుపుకోవడమా?

- నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే.!
- జగన్ జన్మదినోత్సవం వేళ గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగ దగా దినోత్సవ వేడుకలు



గుంటూరు (చైతన్యరథం): [illegible]

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ..

[illegible]

చైతన్యరథం

# భారత్ చంద్రున్ని చేరుకుంటే.. మనం మాత్రం భూమిపై నుంచి లేవడమే లేదు..

**పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ భారత్‌పై కీలక వ్యాఖ్యలు**



పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ మరోసారి భారత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. [illegible] దేశాలు చంద్రున్ని చేరుకున్నాయని, కానీ పాకిస్తాన్ ఇంకా నేలపై నుంచి లేవలేకపోయిందని అన్నారు. బుధవారం ఇస్లామాబాద్‌లో పాకిస్తాన్ ముస్లిం లీగ్-ఎన్ [illegible] ఉద్దేశించి, ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మన పొరుగున్న ఉన్నవారు చంద్రుడిపైకి చేరుకున్నారు. కానీ మనం ఇంకా సరిగ్గా నేలపై నిలబడలేని పరిస్థితిలో ఉన్నాం. ఇది ఇలాగే కొనసాగకూడదు" అని నవాజ్ షరీఫ్ అన్నారు. [illegible]

మూడు సార్లు (1993, 1997, 2017) అధికారం నుంచి తొలగించారని ఆయన పేర్కొన్నారు. [illegible] 2014లో [illegible] 30 రూపాయలకు [illegible]

[illegible]

# ప్రపంచవ్యాప్తంగా 'ఎక్స్' సేవల్లో కొద్దిసేపు తీవ్ర అంతరాయం..!



సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్ (ట్విటర్)' మరోసారి మొరాయించింది. గురువారం ఉదయం కొద్దిసేపు దీని 'ఎక్స్' సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. [illegible] ఎక్స్(X) [illegible]

[illegible]

# అమెరికాలో కుప్పకూలిన హెలికాప్టర్

**ఇద్దరు మృతి**



అమెరికాలో ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. [illegible]

[illegible]

## కరోనాతో మూగబోయిన బాలిక గొంతు..

**అప్రమత్తంగా ఉండాలంటూ మసాచుసెట్స్ వైద్యుల హెచ్చరిక**



కరోనాతో 15 ఏళ్ల బాలిక మాటలు కోల్పోవడం అమెరికాలో వెలుగు చూసింది. మసాచుసెట్స్ వైద్యులు [illegible]

[illegible]

## అమెరికాలో తప్పిపోయిన భారతీయ మహిళ ఆచూకీ చెబితే భారీ రివార్డ్: ఎఫ్‌బీఐ



అమెరికాలో భారతీయ మహిళ నాలుగేళ్ల నుంచి అదృశ్యమైంది. 2019లో అదృశ్యమైన 24 ఏళ్ల జెర్సీ సిటీ మహిళ మయూషి భగత్‌ను [illegible] FBI [illegible] 10 వేల డాలర్ల రివార్డును ప్రకటించింది.

ప్రస్తుతం ఆమె వయస్సు 29 ఏళ్లు. [illegible] 2019, ఏప్రిల్ 29న [illegible]

1994లో [illegible]

# గాజాలో అతిపెద్ద హమాస్ సొరంగాన్ని కనుగొన్న ఇజ్రాయెల్..!



ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని అతిపెద్ద హమాస్ సొరంగాన్ని కనుగొన్నారు. [illegible] 150 అడుగుల కంటే [illegible]

అక్టోబర్ 7న [illegible]

[illegible]

# ఆంధ్రాని అప్పుల కుప్పగా మార్చిన జగన్




# 1,01,18,37,00,00,000